ప్రమాదాలు- భద్రత- ప్రథమ చికిత్స

1. ప్రథమ చికిత్సకు మొదటివాడిగా ఎవరిని పేర్కొంటారు?

జ. ఇస్‌మార్క్ (జర్మనీ దేశస్తుడు)

2. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం వేటిని ఏర్పాటు చేసింది?

జ. 104 అంబులెన్స్ సర్వీసులను

3. పట్టణ ప్రాంతాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు ఎవరికి ఫోన్ చేయాలి?

జ. 108 టోల్ ఫ్రీ నెంబర్

4. ఓ వ్యక్తిని డాక్టర్ వద్దకు తీసుకెళ్లేలోపు ఇచ్చే చికిత్స?

జ. ప్రథమ చికిత్స

5. శరీరం కాలినప్పుడు చర్మం లోపలిభాగం దెబ్బతినే దశ?

జ. ద్వితీయ దశ

6. చర్మం కాలినప్పుడు వచ్చే నొప్పిని తగ్గించడానికి ఇవ్వాల్సిన మందు?

జ. ఆస్పిరిన్

7. చర్మం క్షారాల వల్ల కాలితే వేటితో కడగాలి?

జ. వినిగర్

8. మనిషి చర్మం ఆమ్లాల వల్ల కాలితే వేటితో కడగాలి?

జ. సాడియం బై కార్బోనేట్ (వంటసోడా)

9. అధిక ఉష్ణోగ్రత వల్ల శరీరం పనిచేసే తీరు దెబ్బ తినడాన్ని ఏమంటారు?

జ. ఎండదెబ్బ

10. ఎండదెబ్బ(వడదెబ్బ) తగిలినప్పుడు శరీర ఉష్ణోగ్రత ఎంత వరకు పెరుగుతుంది?

జ. 106 డిగ్రీల ఫారన్‌హీట్

11. శరీం నుంచి ఎక్కువగా లవణాలు, నీరు బయటకు పోవడాన్ని ఏమంటారు?

జ. నిర్జలీకరణం

12. వెథిసిన్‌కోప్ అంటే?

జ. వేడి ప్రదేశాల్లో పనిచేసేవారు ఆకస్మికంగా స్పృహ కోల్పోవడం

13. వేలి కొంకర్లు అని వేటిని పిలుస్తారు?

జ. శరీరం నుంచి సోడియం క్లోరైడ్ కోల్పోయి శరీరం కొంకర్లు పోవడం

14. వడదెబ్బకు ప్రథమ చికిత్స చేసేప్పుడు శరీర ఉష్ణోగ్రతను ఎంత వరకు తగ్గించాలి?

జ. 101^0 F నుంచి 102^0 F వరకు

15. పాముల విషంలో ఉండే రసాయన పదార్థం?

జ. టాక్సిన్

16. నాడీ మండలం మీద పనిచేసే టాక్సిన్‌లు?

జ. న్యూరోటాక్సిన్స్

17. హిమోలైటిక్ టాక్సిన్ అంటే?

జ. రక్తనాళాలు, కణాల మీద పనిచేసే టాక్సిన్‌లు

18. తాచుపాము, కట్లపాము విషం వేటిపై పనిచేస్తుంది?

జ. నాడీ వ్యవస్థ

19. రక్త పింజర విషం వేటిపై పనిచేస్తుంది?

జ. రక్తనాళాలు, రక్త ప్రసరణ వ్యవస్థ

20. సముద్రపాము విషం శరీరంలో వేటిపై ప్రభావం చూపుతుంది?

జ. కండరాలపై

21. కాటు వేసిన పాము ఏదో కనుక్కోలేనప్పుడు వాటికి ఇచ్చే విరుగుడు?

జ. పాలి-వేలెంట్

22. పాము విషాన్ని తటస్థీకరణం చేయడానికి ఏ విధంగా విరుగుడు ఇస్తారు?

జ. విరుగుడులోని ప్రతిరక్షకాలు, విషంలోని టాక్సిన్‌లను గుర్తించి చేస్తారు

23. తాచుపాము శాస్త్రీయ నామం?

జ. నాజానాజా

24. ఓఫియోఫేగస్ హెన్నా శాస్త్రీయ నామం?

జ. నాగుపాము

25. రక్తపింజర శాస్త్రీయ నామం?

జ. బుంగారస్ ఫాసియేటస్

26. St. జాన్స్ అంబులెన్స్ సర్వీస్ వల్ల ప్రథమ చికిత్స ఏ ఏడాది నుంచి ప్రజాదరణ పొందింది?

జ. 1897

27. ప్రథమ చికిత్సను వ్యాప్తిలోకి తేవడానికి కృషి చేసిన సంస్థలు?

జ. బ్రిటీష్ రెడ్‌క్రాస్ సొసైటీ, St ఆండ్రూస్ అంబులెన్స్ సర్వీస్

28. ఎముకలు విరగడంతో పాటు విరిగిన చోట గాయం కన్పించే ఎముకల విరుపు?

జ. ఓపెన్ ఎముకల విరుపు

29. జటిల ఎముకల విరుపు అంటే?

జ. ఎముకతో పాటు కాలేయం, రక్తనాళాలు, పేగులు దెబ్బతినడం

30. సాధారణంగా పిల్లల్లో జరిగే ఎముకల విరుపు?

జ. లేత ఎముక విరుపు

31. ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నప్పుడు చర్మంలో ఉద్రిక్తం చెందేవి?

జ. ఉష్ణగ్రాహకాలు

32. మనదేశంలో ఏటా సుమారు ఎంతమంది పాముకాటుకు గురై మరణిస్తున్నారు?

జ. 15,000 మంది